❖ శిష్యుడు :- స్వాతంత్ర్యానికి, స్వేచ్ఛకు **తేడా** ఏమిటి?

సద్గురువు :- స్వేచ్ఛను **ఒకడిస్తే** అది స్వాతంత్రం.

మరొకడు ఇవ్వడం మీద ఆధారపడకుండా

**సహజంగా** ఉన్న స్వాతంత్రమే స్వేచ్ఛ.

❖ సంతోష్ :- ముక్తికి **సిద్ధులు** ఆటంకమా?

సద్గురువు :- నామ రూపాలు **లేని** 'తాను',

నామరూపాలు **కలిగిన**

'సంతోష్' గా అవ్వడమే **తొలి** సిద్ధి.

'సంతోషే' **ప్రధాన** ఆటంకం ముక్తికి.

❖ శిష్యుడు :- స్వానుభవం అనేది అందరికీ **ఒకే రకంగా** ఉంటుందా?

సద్గురువు :- ఉండదు, ఉంటుంది. **రెండు** సమాధానాలు కరెక్టే.

'ఆత్మ' **వరకు** తీసుకుంటే ఒకటే.,

'ఆత్మ'ను **దాటితే** వేరు, వేరు.